ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబర్ 9, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్‌రెడ్డి సరిపోడు: హరీశ్‌రావు

కనకపు సింహాసనమున' పద్యం సీఎంకు సరిగ్గా సరిపోతుందన్న హరీశ్ రావు

రేవంత్ రెడ్డి తప్పు మీద తప్పు చేస్తున్నారని మండిపాటు

మూసీ మురికి నీళ్లతో కడిగినా రేవంత్ నోటి మురికి పోదని వ్యాఖ్య



## అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి: షర్మిల

ఈ నెల 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు

విపక్ష హోదా లేకుండా అసెంబ్లీకి వెళ్లి ఏం ఉపయోగం అన్న జగన్

అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండడం ఎందుకున్న షర్మిల

## తప్పు చేస్తే పెద్దపెద్దవాళ్లే జైలుకు వెళ్లారు... కేటీఆర్ ఎంత?: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్న మంత్రి

కవితకు బెయిల్ వస్తుందని తెలిసి రెండ్రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని వ్యాఖ్య

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని విమర్శ



### బుల్డోజర్లు ఎక్కించైనా

# మూసీ ప్రక్షాళన చేపడతాం

మూసీ కాలుష్యం అణుబాంబు కంటే ప్రమాదం.. ప్రక్షాళన చేయకపోతే నా జన్మ దండగ

నకిలీ బీజేపీ నేతలవి అవాకులు.. చవాకులు.. మోదీ చేస్తే మెచ్చుకుంటారు.. మేం చేస్తే తప్పా?

బిడ్డ జైలుకెళ్తే దుఃఖించావు.. మా బిడ్డల బాధలు పట్టవా కేసీఆర్?.. ఈ పాదయాత్ర ట్రైలరే

అసలు సినిమా ముందుంది: సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా సంగెంలో మూసీ బాట



యాదాద్రి, నవంబరు 8 : మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం వద్ద మూసీ పునరుజ్జీవ యాత్రను సీఎం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు

(మిగతా 2వ పేజీలో)

# హైదరాబాద్‌లోనే ఉన్నా: కేటీఆర్

ఏసీబీ లాంటి మీ ఏజెన్సీలను ఎప్పుడు పంపినా స్వాగతిస్తా

చాయ్ బిస్కెట్లు ఇస్తా.. మీ బర్త్‌డేకు కేక్ కట్ చేస్తానంటే ఇప్పిస్తా

సీఎం రేవంత్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యలు

మూసీ ప్రాంతంలో పాదయాత్ర చేసే దమ్ముందా అని నిలదీత

హైదరాబాద్: 'ముఖ్యమంత్రి గారూ.. అరెస్టు భయంతో మలేసియాకు పారిపోయానంటూ మీ అనుకూల మీడియాలో వార్తలొచ్చాయి. నేను హైదరాబాద్‌లోనే ఉన్నా.. ఏసీబీలాంటి మీ ప్రభుత్వ ఏజెన్సీలను ఎప్పుడు పంపినా స్వాగతం పలుకుతా. వారికి చాయ్‌తోపాటు ఉస్మానియా బిస్కెట్లు కూడా ఇస్తా. మీ బర్త్‌డే సందర్భంగా వారు కేక్ కట్ చేస్తానంటే నేను ఇప్పిస్తాను' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ 'ఎక్స్'లో సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేశారు. 'సీఎంకు హ్యాపీ బర్త్‌డే.. నా అరెస్టు కోసం ఆయన ఉవ్విళ్లూరుతున్నారు. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిన ఘటనలో మీరు 'ఈస్ట్ ఇండియా కంపెనీ'అంటూ సంబోధించిన సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టగలరా. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల నుంచి

(మిగతా 2వ పేజీలో)



# కేటీఆర్.. యాక్టింగ్ సీఎం



ఆయనదీ, రేవంత్‌దీ ఇచ్చిపుచ్చుకునే దోస్తీ

అది బెడిసికొట్టినప్పుడే కేటీఆర్ అరెస్టు

మీడియాతో బండి సంజయ్ చిట్‌చాట్

హైదరాబాద్, నవంబరు 8 : రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయితే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యాక్టింగ్ సీఎం అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రేవంత్, కేటీఆర్ ఒక్కటేనని.. వారిద్దరి మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణి సాగుతోందని చెప్పారు. అది బెడిసికొట్టినప్పుడే కేటీఆర్ అరెస్టు జరుగుతుంది తప్ప.. ఫార్ములా రేస్, రేవ్ పార్టీ, డ్రగ్స్ కేసులు ఎన్ని వెలుగు చూసినా ఏమీ కాదని తేల్చిచెప్పారు. ఇటీవల జన్వాడ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో దొరికిన వారిని పోలీసులు వదలిపెట్టడం రాజీ రాజకీయం కాదా..? అని ప్రశ్నించారు. కూతురి పెళ్లికి కూడా అందుబాటులో లేకుండా చేసిన కేసీఆర్, కేటీఆర్‌లను అవినీతి కేసుల్లో అరెస్టు చేయకుండా రేవంత్ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని నిలదీశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంజయ్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. సంజయ్, రేవంత్ ఒక్కటే

(మిగతా 2వ పేజీలో)



# ఏక్ హై తో సేఫ్ హై: ప్రధాని మోదీ

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పిలుపు


కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోందని మండిపాటు

ఆర్టికల్ 370ని మళ్లీ తెచ్చే శక్తి ఎవరికీ లేదని వెల్లడి

# 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి

'అనర్హత'అంశంపై హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాదనలు

తదుపరి విచారణ 11కు వాయిదా



# ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కార్పొరేషన్ కృషి:కల్వ సుజాత









కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 08:రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ఆర్యవైశ్య కార్పొరేషన్ కృషి చేస్తుందని కార్పొరేషన్ మొట్టమొదటి చైర్ పర్సన్ కల్వ సుజాత అన్నారు.రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ను ఏర్పాటు చేసిందని కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వైశ్యులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. శుక్రవారం నగరంలోని అరణ్య భవన్ లో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ కల్వ సుజాత మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.తనపై నమ్మకంతో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ గా నియమించినందుకు ఆమె ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఆర్యవైశ్యులకు నేడు సముచిత న్యాయం జరిగిందని,భవిష్యత్ రోజుల్లోనూ మంచి జరుగుతుందన్నారు.వైశ్యులంతా వ్యాపార రంగానికి పరిమితంగా అన్ని రంగాల్లో రాణించాలని ఆమె పిలుపు నిచ్చారు.తాడుబంద్ హనుమాన్ దేవాలయం నుంచి అరణ్య భవన్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు మధుయాస్కి గౌడ్,చిన్నారెడ్డి,జీవన్ రెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు అమరవాది లక్ష్మీనారాయణ, పార్శి ప్రకాష్,బెల్లి రమేష్ గుప్తా,కాసం వెంకట హరి, రాయల శ్రావణ్ కుమార్ గుప్తా,బచ్చు నగేష్,పెద్ది నాగరాజు,రామని తిరుమలేష్,రేబల్లి శ్రీనివాస్, గంప కృష్ణ,ఉప్పల శ్రీనివాస్,పెరుమాళ్ళ అనిల్ కుమార్,పెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ బాలికల కళాశాల వసతిగృహంలో ముఖ్యమంత్రి రేవంత్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు







మలక్ పేట వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ప్రభుత్వ బాలికల కళాశాల వసతిగృహం, మలక్ పేట నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతినెలా అందిస్తున్న మెస్ ఛార్జీలను రూ.1500 నుండి రూ.2100 లకు పెంచడం డైట్, అస్మెటిక్ చార్జీలను 40% శాతం మేరకు పెంచుతూ ప్రభుత్వ విద్యను బలోపేతంకై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి ఎం రేణుక మాట్లాడుతూ మెస్ చార్జీలు డైట్ కాస్మెటిక్ చార్జీలను 40% మేరకు పెంచడం ద్వారా ప్రస్తుతం విద్యార్థులకు ప్రతిరోజు గుడ్డు, పండు మరియు వారంలో రెండుసార్లు చికెన్ అందజేస్తున్నాం అని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఏక్ హై తో సేఫ్ హై: ప్రధాని మోదీ

### మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పిలుపు

### కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోందని మండిపాటు

### ఆర్టికల్ 370ని మళ్లీ తెచ్చే శక్తి ఎవరికీ లేదని వెల్లడి



ధూలే/నాసిక్: మనమంతా ఒక్కటిగా కలిసికట్టుగా ఉంటేనే ఎప్పటికీ సురక్షితంగా ఉంటామని(ఏక్ హై తో సేఫ్ హై) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆయన శుక్రవారం మహారాష్ట్రలోని ధూలే, నాసిక్‌లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించారు. విపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)పై విమర్శలు గుప్పించారు. చక్రాలు, బ్రేకులు లేని ఎంవీఏ వాహనంలో డ్రైవర్ సీటును ఆక్రమించుకోవడానికి కూటమి నేతలు పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆ కూటమికి ఒక దశ దిశ లేదన్నారు. అభివృద్ధి అజెండాతో ముందుకొచ్చిన మహాయుతి కూటమిని మరోసారి గెలిపించాలని మహారాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచార సభల్లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ బంటేంగే తో కటేంగే(విడిపోతే నష్టపోతాం) అని నినదించగా, మోదీ బదులిస్తూ 'ఏక్ హై తో సేఫ్ హై' అని పిలుపునిచ్చారు. వినాయక్ దామోదర్ సావర్కర్, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే దేశానికి ఎన్నో సేవలు చేశారని ప్రధానమంత్రి కొనియాడారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని మహారాష్ట్రకు రప్పించి, సావర్కార్, థాకరే గురించి 15 నిమిషాలు ప్రశంసిస్తూ మాట్లాడించగల సత్తా మీకుందా? అని ఎంవీఏ కూట మి నేతలకు సవాలు విసిరా రు. విభజన రాజకీయాలకు మారు పేరు కాంగ్రెస్ అని మండిపడ్డారు. స్వార్థం కోసం కులాల మ్య ధ్య చిచ్చు పెట్టడం ఆ పార్టీకి అలవాటేనని ధ్వజమెత్తారు. జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచి రిజర్వేషన్లను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని చెప్పారు. ఇప్పుడు నాలుగో తరం యువరాజు(రాహుల్ గాంధీ) కూడా కులాల పేరిట సమాజాన్ని విడదీస్తున్నారని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు.

**ప్రజలు కలిసి ఉంటే కాంగ్రెస్ ఆటలు సాగవు**

ఒక కులంపై మరో కులం పోరాడేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండా. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలు అభివృద్ధి చెందడం, తగిన గుర్తింపు పొందడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు. మనమంతా కలిసి ఉంటేనే భద్రంగా ఉంటామని అందరూ గుర్తుంచుకోవాలి. ఐక్యంగా ఉండాలి. కాంగ్రెస్ విసురుతున్న వలలో చిక్కుకోవద్దు. అన్ని వర్గాల ప్రజలు కలిసి ఉంటే కాంగ్రెస్ ఆటలు సాగవు. జమ్మూకశ్మీర్‌లో భారత రాజ్యాంగాన్ని వర్తింపజేయకుండా కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి కుట్ర పన్నుతోంది. అక్కడ అంబేడ్కర్ రాజ్యాంగం మాత్రమే అమలవుతుంది. అందులో మరో మాటలేదు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించే శక్తి ప్రపంచంలో ఎవరికీ లేదు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు పాకిస్తాన్ అజెండాను ప్రోత్సహిస్తున్నాయి. విభజనవాదుల భాష మాట్లాడుతున్నాయి. ఆర్టికల్ 370ని మళ్లీ తీసుకురావాలంటూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో తీర్మానం చేశారు. వ్యతిరేకించిన బీజేపీ ఎమ్మెల్యేలను బయటకు వెళ్లగొట్టారు. కాంగ్రెస్ కుతంత్రాలను దేశం అర్థం చేసుకుంటోంది" అని నరేంద్ర మోదీ

# కేటీఆర్.. యాక్టింగ్ సీఎం

అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యపై స్పందించారు. రేవంత్‌ను, కాంగ్రెసను ఎక్కువ విమర్శించేది తానేనని సంజయ్ తెలిపారు. కేటీఆర్, రేవంత్ ఒక్కటే అన్నదానికి వంద ఉదాహరణలు చెబుతానని.. తాను రేవంత్ ఒక్కటే అన్నదానికి కేటీఆర్ ఒక్క ఉదాహరణయినా చెప్పాలని డిమాండ్‌చేశారు. అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్లడం ఎంత నిజమో.. రాజ్‌భవన్ కేంద్రంగా బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కావడం అంతే నిజమని సంజయ్ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీని ఉద్దేశించి అంత సంస్కారహీనంగా మాట్లాడతారా? అని కేటీఆర్‌పై మండిపడ్డారు. కేటీఆర్‌తో పోలిస్తే హరీశ్ పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయత ఉందన్నారు. గవర్నర్‌కు కూడా ప్రొటోకాల్ ఇవ్వని మూర? ప్రభుత్వం బీఆర్ఎసదని విమర్శించారు. రాజ్‌భవన్‌ను కూడా రాజకీయం చేస్తారా? అని మండిపడ్డారు. శంషాబాద్ మునిసిపాలిటీ పరిధి ఎయిర్‌పోర్టు నిర్వాసితుల కాలనీలోని హనుమాన్ ఆలయంలో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసి మూడు రోజులైనా పోలీసులు చర్యలు తీసుకోలేదని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని సంజయ్ ధ్వజమెత్తారు.

**రాహుల్ బీసీలకు క్షమాపణ చెప్పాలి: లక్ష్మణ్**

కాంగ్రెస్ చారిత్రక తప్పిదాల వల్ల దేశ వ్యాప్తంగా బీసీలు అన్యాయానికి గురయ్యారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. ఇందిర హయాంలో అసలు బీసీ కమిషనే ఏర్పాటు చేయలేదని, మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ వ్యతిరేకించారని పేర్కొన్నారు. రాహుల్ ముందు బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలను ప్రలోభపెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనను తెరమీదకు తెచ్చిందని విమర్శించారు.

# హైదరాబాద్‌లోనే ఉన్నా: కేటీఆర్

ఆంధ్రా కాంట్రాక్టర్‌ను తొలగించే దుమ్ముందా. సీఎం హోదాలో ఒక కాంట్రాక్టు సంస్థకు గులాంగిరి చేస్తున్నావా'అని కేటీఆర్ మండిపడ్డారు.

**పుండు ఒక చోట.. మందు మరోచోట**

'మూసీ ప్రాజెక్టు బాధితులను పట్టించుకోకుండా మరోచోట సీఎం పాదయాత్ర చేస్తూ పుండు ఒక చోట అయితే మందు మరోచోట అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. వేల ఇళ్లను కూల్చివేసేందుకు ప్రణాళికలు వేసి..లక్షలాది మందిని నిరాశ్రయులను చేసే ప్రణాళిక వేసిన సీఎం దొడ్డిదారిన మరోచోట పాదయాత్ర డ్రామా చేస్తున్నారు. లక్షలాది మంది ఆక్రందనలకు కేరాఫ్‌గా మారిన హైదరాబాద్ మూసీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేసే ధైర్యం, చిత్తశుద్ధి సీఎంకు లేదు. దశాబ్దాలపాటు వ్యర్థాలు కలుస్తుంటే అరవై ఏళ్లు కళ్లుండీ చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ వ్యవహరించింది. మూసీ దోపిడీ ప్రాజెక్టు కన్సల్టెంట్లతో మూడురోజుల పాటు చర్చించే సమయం సీఎంకు ఉంది. కానీ ఆరు గ్యారంటీల అమలుపై సమీక్షించేందుకు సమయం లేదా. మోసపూరిత హామీలను పక్కన పెట్టి కమీషన్ల కోసం మూసీ ప్రాజెక్టును నెత్తిన పెట్టుకున్నారు. పాదయాత్ర చేసినా పొర్లుదండాలు పెట్టినా మూసీ పరీవాహక ప్రాంత ప్రజల వేదన మీకు శాపంగా మారుతుంది'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**నల్లగొండ నేతల అరెస్టు అక్రమం**

ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతీ సందర్భంలో బీఆర్ఎస్ నేతలను ముందస్తు, హౌస్ అరెస్టుల పేరుతో నిర్బంధానికి గురి చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే మా నేతల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది. ఎన్ని నిర్బంధాలకు గురిచేసినా కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, హామీల అమలులో వైఫల్యంపై ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం'అని కేటీఆర్ పేర్కొన్నారు.

# తప్పు చేస్తే పెద్దపెద్దవాళ్లే జైలుకు వెళ్లారు... కేటీఆర్ ఎంత?: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్న మంత్రి

### కవితకు బెయిల్ వస్తుందని తెలిసి రెండ్రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని వ్యాఖ్య

### బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని విమర్శ



తప్పు చేస్తే పెద్దపెద్ద వాళ్లే జైలుకు వెళ్లారు... ఇక కేటీఆర్ ఎంత? అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్నారు. మద్యం పాలసీ కేసులో అరెస్టైన కవితకు బెయిల్ వస్తుందని ముందే తెలియడంతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రెండు రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అర్థంలేని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర సభలో కోమటిరెడ్డి...**

సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను మూసీ నది పక్కన చేసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర ముగిసిన అనంతరం నాగిరెడ్డిపల్లిలో జరిగిన బహిరంగ సభలో కోమటిరెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు ఉద్యమం సమయం నుంచి నాటకాలు ఆడుతూనే ఉన్నారని మండిపడ్డారు. ఉద్యమం సమయంలో తనకు అగ్గిపెట్టె దొరకలేదని హరీశ్ అన్నారని... ఆ రోజు మనం నమ్మి ఉండవచ్చు... కానీ ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే డోజర్లకు అడ్డం పడతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని... అలా వస్తే వారి మీది నుంచి డోజర్లను పోనిస్తామని హెచ్చరించారు. తనను జైలుకు పంపిస్తే యోగా చేసి, పాదయాత్ర చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని, కానీ ఆయన మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్యానించారు. పదేళ్లు సమయం ఇచ్చినా మూసీని ప్రక్షాళన చేయని బతుకు ఎందుకని ధ్వజమెత్తారు.

# అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి: షర్మిల



మచిలీపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి ఏం ఉపయోగం అంటూ జగన్ పేర్కొనడంపై షర్మిల స్పందించారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో కొనసాగడం ఎందుకని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లనివారు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అది జగన్ అయినా, ఇతర వైసీపీ ఎమ్మెల్యేలైనా... అసెంబ్లీకి వెళ్లే ఆలోచన లేనప్పుడు పదవుల నుంచి తప్పుకోవాలని సూచించారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 11 నుంచి జరగనుండడం తెలిసిందే.



## రిటైర్డ్ ఉపాధ్యాయులు కొంకిమల్ల యాదగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

### - యాదగిరి పార్థవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన చింతల రవికుమార్ గుప్త

### - శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...రిటైర్డ్ ఉపాధ్యాయులు కుంకిమల్ల యాదగిరి గత 40 రోజుల నుండి అనారోగ్యంతో మలక్పేట్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు ఉదయం 8:30 నిమిషములకు తుది శ్వాస విడిచారు. విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్త యాదగిరి పార్ధవదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం యాదగిరి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. యాదగిరి కి నలుగురు కుమారులు కిషోర్ కుమార్, శ్రీనివాస్, వినోద్, నవీన్ లు, వీరిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. సాయంత్రం 5 గంటలకు వనస్థలిపురం సాహెబ్ నగర్ లోని స్మశాన వాటికలో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. అంత్యక్రియలలో చింతల రవికుమార్ గుప్త మరియు వారి మిత్రులు రామ్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## యాదాద్రి ఇకపై యాదగిరిగుట్ట.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

### - టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ యాదగిరిగుట్టని కుల నిర్మాణం చేపట్టి యాదాద్రిగా పేరు నామకరణం చేశారు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి పేరు మారుస్తూ యాదగిరిగుట్టగా పేరు మార్చాలని ఆదేశించారు ఇకపై రికార్డుల్లో ఇదే కొనసాగించాలని సూచించారు ఇక టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు యాదాద్రి ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావే శంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కల్వకుర్తి నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:– సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కల్వకుర్తి లోని మహబూబ్ నగర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమారు,బాలు, వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, వివిధ గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లాలో తొలిసారిగా నిర్వహించే సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - మాజీ ఎంపీటీసీ ఉడుత ఆంజనేయులు యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) నేడు భువనగిరి పట్టణ కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లా స్థాయిలో జరుగు "సదర్" సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మన్నె వారి పంపు గొర్ల కాపరులని ఆహ్వానించిన మాజీ ఎంపీటీసీ ఉడుత ఆంజనేయులు యాదవ్, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు ర్యాకల రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బాత్క అశోక్ యాదవ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శరత్ యాదవ్ జిల్లాలో యాదవులు భారీ సంఖ్యలో పాల్గొని సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తిమ్మా పురం యాదవ సంఘం అధ్యక్షులు తోటకూరి రమేష్ యాదవ్ జగత్ యాదవ్ మన్నేవారి పంపు గ్రామ యాదవ నాయకులు సోదరులు తదితరులు పాల్గొన్నారు

# రజకులు ఎస్సీలో చేరుట ఎస్సీ సంఘాలు సానుకూలమే?

### ప్రభుత్వ వైఖరేంటి ?? బుద్దారం శివకుమార్

మహబూబ్నగర్, నవంబర్ 08(వార్త మిర్రర్ ):రజక కులస్తులు దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న ధోభీలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక విద్యలో అసమానతలు తలెత్తుతున్నాయని కావున రజక కులస్తులు ఎస్సీలో చేరటం న్యాయమైనదే అని ఎస్సీ సంఘాలతో పాటు ప్రజాసంఘాలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశాయని నడిమింటి శ్రీనివాస్ అన్నారు. మహబూబ్నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న హాజరయ్యారు. జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో రజక కులస్తులు నేటికి వివక్షతకు గురైతున్నారని, వృత్తి చేసే మహిళలకు రక్షణ లేదని, అంటు ముట్టు బట్టలు ఉతుకుతున్నారు కావున మమ్మల్ని ఎస్సీలుగా గుర్తించి న్యాయం చేయాలని



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ని కోరుతున్నామని ఆయన అన్నారు. సమావేశానికి మహబూబ్నగర్ పట్టణ అధ్యక్షులు నాగరాజు,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడేలయ్య నాగేష్, ఎస్.కేశవులు, ఆంజనేయులు, యాదయ్య,చందు, నరేష్, రమేష్, చంద్రయ్య, రాజు తదితరులు హాజరయ్యారు

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మందమర్రి నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని బి1 కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెన్నూర్ మాజి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా మాజి ప్రధాన కార్యదర్శి సొట్కు సుదర్శన్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెడ్పిటిసి నుంచి మొదలై ఎమ్మెల్యేగా ఎంపీగా ముఖ్యమంత్రిగా ఎదిగారని అన్నారు. పిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ఓయాణించిందని వారు గుర్తు చేశారు. టిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు తుంగలో తొక్కిందని వారు మండిపడ్డారు. రాష్ట్రంలో దళితులు,గిరిజనులు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులకు గురవు తున్నారని దళిత గిరిజన దండోరా సభతో ప్రజల్లోకి వెళ్లి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ సూచనల మేరకు 6 గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అందులో ఐదు పథకాలు అమలు అవుతున్నాయని మరో గ్యారంటీ అతి త్వరలోనే అమలు జరుగుతుందని వారు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని



ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గడ్డం రజిని,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్,సీనియర్ నాయకులు గుడ్ల రమేష్,మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకం రాజు,సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, సునీల్ కుమార్,మంకు రమేష్, అంకం రాజ్ కుమార్,కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ సమావేశం నిర్వహించాలి

### -జిఎంకు డిమాండ్ డ్రాఫ్ట్ అందించిన గుర్తింపు సంఘం-

మందమర్రి నవంబర్ 8: వార్త మిర్రర్ ప్రతినిధి ఏరియాలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి వెంటనే స్ట్రక్చర్ సమావేశం సమావేశం నిర్వహించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఏరియా జిఎం దేవేందర్ కు స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేయాలని 15 సమస్యలతో కూడిన డ్రాఫ్టును అందచేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కార్యదర్శి నరేంద్ర సత్యనారాయణ ఉపాధ్యక్షులు భీమనాదుని సుదర్శన్ లు మాట్లాడారు. ఆర్ కే పి ఏరియా హాస్పిటల్లో. కేకే1 డిస్పెన్సరీలో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని సరైన వైద్య సదుపాయం లేక కార్మికులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వైద్యులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. కేకే ఓసీలో విధులు నిర్వహిస్తున్న సంస్థ క్వార్టర్స్ లేని సొంత ఇల్లు ఉన్న కార్మికులకు హెచ్ఆర్ఏ (ఇంటి కిరాయి) చెల్లించడం లేదనీ వారికి వెంటనే ఇంటి కిరాయి చెల్లించాలనీ కోరారు. సింగరేణి క్వార్టర్లలో ప్రైవేటు వ్యక్తులు అనధికారికంగా ఉండడం వలన మంచి క్వార్టర్లు ప్రైవేటు వ్యక్తుల



ఆధీనంలో ఉండడంతో కార్మికులకు అన్యాయం జరుగుతుందనీ తక్షణమే అనధికారికంగా ఉన్న వాళ్లను ఖాళీ చేయించి కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు చలి కోట్లు అందించాలని,కార్మికులకు నాణ్యమైన బూట్లను సరఫరా చేయాలని,కార్మికుల క్వార్టర్లు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే స్ట్రక్చర్ మీటింగు ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు పాల్గొన్నారు.



## పొన్నారం జడ్పీఎస్ఎస్ లో సిఎం జన్మదిన వేడుకలు

### -విద్యార్థులకు పెన్నులు స్వీట్లు పంపిణీ -

మందమర్రి నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలోని పొన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమిది రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు,పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాస్ సంతోష్ కుమార్ గందే రాంచందర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపిరినీ అందించి పార్టీని విజయపథాన నడిపించి, ప్రజల అభిమానాన్ని చూరగొనీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాయకులు రేవంత్ రెడ్డి అని ఆన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్నాల కొమురయ్య, పెంచాల రాజలింగు, కొమురయ్య,కోట్టే సంపత్, వేల్పుల శంకర్,బొజ్జ రాములు, బేర సమ్మయ్య,కోలా భూశనం, నీలం రవి, నర్సింగోజు తిరుపతి,కొట్రంగి పున్నం, మనోహర్ లు పాల్గొన్నారు.

## జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాంబావ్ నియామకం



మందమర్రి నవంబర్ 8: వార్త మిర్రర్ ప్రతినిధి

మంచిర్యాల జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్ పీ పీ )గా ఏ. రాంబావ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లలపై అత్యాచారం రక్షణ కేసులను వేగవంతమైన విచారణ చేయడానికి మూడేళ్లపాటు ఆయన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కొనసాగుతారనీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఫోక్సో కోర్టుకు సంబంధించి ప్రభుత్వం తరపున ఆయన వాదిస్తారు. కాగా రాంబావ్ ఇరవై ఏళ్లుగా జిల్లాలోని వివిధ కోర్టులలో వివిధ కేసులపై వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా మంచిర్యాల బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, ఇతర సంఘాల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిమ స్పెషల్ గిఫ్ట్ తో మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా తన పుట్టినరోజు రేవంత్ రెడ్డి ప్రతిమను తయారుచేసి అందజే యాలనుకు న్నారు మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ సమయం అవకాశం కుదరకపోవడంతో తమ అభిమాన నాయకుని హైదరాబాద్ లోని తన నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి అందజేస్తానని తెలిపారు ఎండి రహీం షరీఫ్



## క్యాతన్పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

### పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ -

మందమర్రి నవంబర్ 8: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాతనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నీ సందర్శించి ప్రాజెక్ట్ ప్రగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్, సంబంధిత అధికారులతో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం కాకుండా, పనులు వేగవంతం ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. పట్టణ ప్రజలకు రవాణా సౌకర్యం సకాలంలో అందించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాలని అన్నారు. ఇదిలా ఉండగా క్యాతన్పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన ఫ్లై యాష్ వెంటనే సరఫరా చేయాలని, నిర్మాణ పనులు నిరంతరాయంగా జరిగేందుకు ఫ్లై యాష్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపీపీ)జనరల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



### పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్, బి ఆర్ ఎస్ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్డి

కల్వకుర్తి తలకొండపల్లి నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:– తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటు నందిస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారముతో వచ్చినటువంటి చెక్ బాధితుని కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును పంపిణీ చేశారు. గత కొంత కాలం క్రిందట అనారోగ్యముతో ఆసుపత్రి లో చేరి చికిత్స పొందిన దేరంగుల హర్షవర్ధన్ సీఎం ఆర్ఎఫ్ కి అప్లై చేయడం జరిగింది. భాధితుని తండ్రి దేరంగుల రమేష్ కి రూ "32,500 రూపాయల చెక్కును అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు,నరసింహ, బొంబాయి రాజు,వెంకటేష్, గురువయ్య, జీవ, పాండు, గోపాల్, తిరుపతయ్య,కోల అశోక్, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

### సిపి(ఐ)ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్




మందమర్రి నవంబర్ 8: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రజా ఉద్యమాలతోనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని సమస్యల పరిష్కారానికి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. పట్టణంలోని కా.టీ ఎన్ వి రమణ నగర్ ( శ్రీ కృష్ణ గార్డెన్ )లో నిర్వహించిన సిపిఐ(ఎం) మంచిర్యాల జిల్లా 3 వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంచిర్యాల జిల్లా పారిశ్రామిక జిల్లాగా,అభివృద్ధికి అవకాశం మెండుగా ఉన్న వెనుకబడిన జిల్లాగానే మిగిలిందని అన్నారు.జిల్లాలోని 6 మండలాల్లో సింగరేణి సంస్థ విస్తరించి ఉందని ,మిగితా మండలాల్లో వ్యవసాయమే ప్రధానంగా ఉందని,పర్యాటక ప్రాంతాలు,అటవీ సంపద ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం మూలంగా అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉందని విమర్శించారు.జిల్లాలో ప్రాణహిత,కాళేశ్వరం,ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఉన్నప్పటికి జిల్లాకు చుక్క నీరు అందడం లేదని,గత,ప్రస్తుత పాలకులు తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టక పోవడం మూలంగా జిల్లాకు సాగు,త్రాగు నీరు అందకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలో ఓపెన్ కాస్ట్ గనులు,వ్యవసాయ రంగంలో వాడుతున్న మందుల వల్ల కాలుష్యం వెదజల్లి పర్యావరణ%శీ% దెబ్బతింటుందని,మరో వైపు ఆహారం,కూరగాయలు,నిత్యావసర సరుకుల,మందుల కల్తీ పెరిగి ప్రజలు నిత్యం అనారోగ్యాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రజలకు సరైన ప్రభుత్వ వైద్యం అందక ప్రయివేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా దోపిడీకి గురౌవుతున్నారని అన్నారు.పాలకులు,కొంత మంది రాజకీయ నాయకుల స్వార్థానికి యువత గంజాయి,మద్యానికి బానిసై తమ భవిష్యత్తును కోల్పోతున్నారని,మహిళలపై హింస,వరకట్న వేదింపులు,హత్యలు,ప్రేమ పేరుతో మోసాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా కుల వివక్షత పేరుతో అనాగరిక చర్యలు కొనసాగుతున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు నోచుకోవడం లేదన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సం.రాలు గడిచినప్పటికి ఇళ్లు,త్రాగు నీరు,రవాణ సౌకర్యం లేని ప్రాంతాలున్నాయని ఆయా గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.సాగు భూములకు పట్టాలు,హక్కు పత్రాలు రాకపోవడం వల్ల నిత్యం సాగుదారులు ఇబ్బందులకు గురౌతున్నారని ఆదివాసీ,కొలం,నాయకపోడ్, కోయ తదితర తెగలపై అటవీ శాఖ అధికారుల దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తి దారులకు ప్రభుత్వం ప్రోత్సాహం లేక వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు అమలు కావడం లేదని. కేవలం ఫ్రీ బస్సు ను మాత్రం అమలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల జీవోలను విడుదల చేయకపోవడంతో పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారని అన్నారు.జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారం కోసం, జిల్లా అభివృద్ధికై భవిష్యత్తులో సీపీఐ(ఎం) అధ్వర్యంలో జరిగే పోరాటాలు, ఆందోళనలకు జిల్లా ప్రజలు సిద్ధం కావాలని ఆయన కోరారు.సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైల్ల ఆశయ్య,జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కనికరపు అశోక్, దాసరి రాజేశ్వరి,ఎర్మ పున్నం,జిల్లా సీనియర్ నాయకులు సత్యనారాయణ, కమల కుమారి, నర్సింగారావు, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్ కుమార్, బోడేంకి చందు, గోమాస అశోక్, దాగం రాజారాం, జిల్లాలోని పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



### ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్,

కల్వకుర్తి నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన కార్యక్రమాలలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ కు వేద పండితులు స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో వారి స్వంత నిధులతో అత్యంత అద్భుతంగా పున్నర్ నిర్మించి నేడు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత నిధులు రూ"3 కోట్లతో పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారనీ,గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహ ,ధ్వజస్తంభం పునర్ నిర్మించడం జరిగింది.

# హైదరాబాద్ లో 16వ ఎడిషన్ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో




హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...దక్షిణాసియాలోనే అతిపెద్ద, అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ పౌల్ట్రీ ప్రదర్శన అతి త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ “16వ సంచిక పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో- 2024” ను నవంబర్ 27 నుంచి 29, 2024 వరకు నిర్వహించనున్నట్లు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ)/ పౌల్ట్రీ ఇండియా వెల్లడించాయి. హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ కాంప్లెక్స్‌లో జరుగుతుంది. దీనికి అనుబంధంగా ముందు రోజు నవంబర్ 26, 2024న హెూటల్ నోవాటెల్(ఎచ్ఐసీసీ) హైద రాబాద్ నందు నాలెడ్జ్ డే టెక్నికల్ సెమినార్ ఉంటుంది.“అన్‌లాకింగ్ పౌల్ట్రీ పొటెన్షియల్” అనే అంశంపై నెట్‌వర్కింగ్, విజ్ఞానాన్ని పంచుకునేందుకు, అంతర్జాతీయ పౌల్ట్రీ పరిశ్రమలో వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ఈ అంతర్జాతీయ పౌల్ట్రీ పరిశ్రమ ఒక వేదిక కానుంది. 50కి పైగా దేశాల నుంచి సుమారు 400 మంది ప్రదర్శకులు ఇందులో పాల్గొనే అవకాశం ఉంది. కోళ్ళ పరిశ్రమ రైతులు, ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ఇంటిగ్రేటర్లు, ప్రపంచ పౌల్ట్రీ నిపుణులు సహా దాదాపు 40,000 మంది సందర్శకులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. దక్షిణాసియాలో అతిపెద్ద పౌల్ట్రీ ప్రదర్శనగా ఈ సంవత్సరం పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో.. కోళ్ళ పరిశ్రమ నిర్వహణ, ఆరోగ్యం, పోషణ, ఉత్పత్తి సాంకేతికతలలో తమ ఆవిష్కరణలను ప్రదర్శించడానికి జాతీయ, అంతర్జాతీయ, ప్రదర్శనకారులను ఒక్క చోటకి చేర్చుతోంది. ఈ ప్రదర్శనను 27,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఆరు ఎగ్జిబిషన్ హాళ్లలో ఏర్పాటు చేయనున్నారు. ఉదయ్ సింగ్ బయాస్, ఐపీఈఎంఏ/ పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు, భారతదేశంలో పౌల్ట్రీ పరిశ్రమకు పెరుగుతున్న ప్రాముఖ్యాన్ని నొక్కి చెప్పారు. భారతదేశ ఆహార భద్రత, గ్రామీణ ఉపాధి, పోషకాహార సంక్షేమానికి మూలస్తంభమైన పౌల్ట్రీ రంగానికి అండగా నిలవాలని మరియు బలోపేతానికి కృషి చేయాలని లక్షలాది పౌల్ట్రీ రైతుల తరపున ప్రభుత్వానికి ఐపీఈఎంఏ విజ్ఞప్తి చేస్తోంది. ఏటా ఆర్థిక వ్యవస్థకి రూ. 1.35 లక్షల కోట్ల సహకారాన్ని, లక్షలాది మందికి అవసరమైన ప్రొటీన్‌లను అందిస్తున్న పౌల్ట్రీ పరిశ్రమ.. ముడిసరుకు వ్యయాలు పెరగడం, ముఖ్యంగా మొక్కజొన్న, సోయా వంటి దాణా ఉత్పత్తులకుబీ సోయా మీల్, పౌల్ట్రీ పరికరాలపై జీఎస్టీ భారం కారణంగా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ధరలను స్థిరీకరించడానికి, అందుబాటు ధరలో దాణా లభ్యతకు, ప్రాధాన్యతా రంగ రుణ పరిమితిని విస్తరించడం ద్వారా రుణాలను మరింత సులువుగా పొందేలా వీలు కల్పించేందుకు తక్షణ విధానపరమైన జోక్యాలు అవసరం, ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి సోయా మీల్, ప్రాసెసింగ్ మెషినరీపై జీఎస్టీ మినహాయింపు, రబీ మొక్కజొన్న సాగు పెంచడం, దాణా వ్యయాలను స్థిరీకరించడానికి ఇథనాల్ ఉత్పత్తి కోసం చేస్తున్న మొక్కజొన్న దిగుమతులను నియంత్రించాలని కోరుతున్నాము అని అన్నారు. ఐపీఈఎంఏ నిర్వహిస్తున్న 16వ విడత పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో %-% 2024.. విజ్ఞానం, ఆవిష్కరణలను పంచుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులను ఒక్క చోటకి చేర్చడం ద్వారా పౌల్ట్రీ నిపుణులకు ఒక ప్రధాన కేంద్రంగా మారుతుంది. పౌల్ట్రీ సైన్స్, ఫీడ్ ఎక్విప్‌మెంట్, బ్రీడింగ్ టెక్నాలజీస్, యానిమల్ హెల్త్ సొల్యూషన్స్, పోషకాల పరిశోధనలో అత్యంత అధునాతన మార్పులకు ప్రదర్శనగా ఉపయోగపడు తుంది. అవగాహన, ఆవిష్కరణల ద్వారా పౌల్ట్రీ పరిశ్రమను బలోపేతం చేయ డంపై దృష్టి సారిస్తూనే.. పౌల్ట్రీ నిర్వహణ, ఉత్పత్తిలో ఉత్తమ ప్రమాణాలు, వినూత్న ధోరణు లను అన్వేషించడానికి ఒక ప్రధాన వేదికగా నాలెడ్జ్ డే టెక్నికల్ సెమినార్ నిలుస్తుందని అన్నారు.



### మానికేశ్వరి నగర్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 8.. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మాణికేశ్వరి నగర్ బస్తీలో కాంగ్రెస్ నాయకులు బర్తడే కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎంకు దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ లాజరస్, వేముల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి,గండికోట వెంకటేష్, లింగయ్య, జైదీప్, అశోక్, ఏ. నర్సింహ, బోదాస్ వెంకటేష్, ముత్తై, పల్లపు కుమార్, కె. నర్సింహ,బి.వెంకటేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



### కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 8... సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో లాలాపేట లేబర్ అడ్డ వద్ద సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ విచ్చేసి బర్త్డే కేకును కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ లాల్, రామ్ లాల్, సందీప్ రాజ్, బ్రహ్మాజీ, శైలేందర్, విశాల్,అనిరుద్, ఈ ఎస్. రవి, సృజన్, వెంకటేష్, ఆటో శ్రీనివాస్ పాల్గొన్నారు.



### ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 8 ==

మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ సమీపంలో చౌహన్ హాస్పిటల్లో ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను మాజీ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.మోమోగ్రామ్ సేవలను అందుబాటులోకి తెచ్చినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని యాజమాన్యాన్ని కోరారు లిఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా సికింద్రాబాద్

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి డివిజన్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ ఆద%శీ% సంతోష్ కుమార్ కార్యకర్తలతో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆదం సంతోష్ నాయకులు కార్యకర్తలతో కలిసి లాలాపేట్ ప్రధాన రోడ్డులో ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ బస్సులో వెళుతున్న మహిళా ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. లాలాపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సీఎం బర్త్ డే వేడుకల్లో నాయకులు జీడీ అమర్ నాథ్ గౌడ్, జలంధర్ రెడ్డి, అభిషేక్, బ్రహ్మాజీ ,అనిల్, షఫీ వహీద్ ఖాన్, కిషోర్ ,శైలేందర్, అబ్దుల్, చక్రధర ,గంట రాజు సాగర్ శిల్పాచారి, బబ్లు పాల్గొన్నారు.



### మండల కేంద్రంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్08: జగిత్యాల జిల్లా భీమరం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం రోజున కేక్ కట్ చేయడం జరిగింది. అలాగే ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథకంలో దూసుకుపోతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం, ఉరుమడ్ల లక్ష్మన్, ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, బీసీ సెల్ అధ్యక్షులు ముంజ కిషన్, అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లచ్చునయక్, తేలు నరేష్, పిడమల్ల గంగాధర్, గుగ్గిళ్ళ గంగాధర్, ఎండి నిజామొద్దీన్, బొమ్మెన ప్రశాంత్, చెక్కపెల్లి శంకర్, చెక్కపెల్లి సంజీవ్, ఆవ సాగర్,దువ్వాస గంగాధర్, ఆవ శంకర్, పుట్ట రాజేందర్, సురకంటి రాజిరెడ్డి, పెద్దిరెడ్డి స్వామి, ఉత్కం శంకర్, గడ్డం జీవన్, చుక్క తిరుపతి, నవీన్, ఎండి హైమద్ యువకులు ఉమ్మడి రవి, బైర శ్రీకాంత్ తదిరులు పాల్గొన్నారు.



### ఓయూలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 8... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు జంపాల రాజేష్ మాట్లాడుతూ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సమిష్టి నాయకత్వంలో సమర్థవంతమైన పాలన అందిస్తు న్నారని పేర్కొన్నారు. ప్రజా పాలన పనితీరు వల్ల ప్రజల్లో కొత్త ఉత్సాహం వచ్చిందని ముఖ్యంగా నిరుద్యోగ విద్యార్థుల్లో జాబ్ క్యాలెండర్ వల్ల కొత్త ఉత్సాహం వచ్చిందని ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందుతున్నాయన్నారు. రైతుల పక్షపాతి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజా సంక్షేమం కొరకు కొత్త విధానాలు తీసుకొచ్చి నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందేలా ప్రణాళికలు తయారు చేశారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పాలనను తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. ఇదేవిధంగా వచ్చే 10 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేయాలని ఆయనకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శేషు, కొమన బోయిన సైదులు యాదవ్, సోమశేఖర్, భీమరి సాయి, సమ్మర్ సతీష్, విజయ్, రాము, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### డిప్యూటీ మేయర్ కార్యాలయం వద్ద ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 8... సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోత శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మొదటి జన్మదిన వేడుకలకు తార్నాక డిప్యూటీ మేయర్ కార్యాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. టి టి యు సి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి తో కలిసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని బర్త్డే సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో పేర్కొన్నట్టే ఆరు పతకాల అమలు తో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. దాంతోపాటే మూసి నది ప్రక్షాళనతో నగర ప్రజలతోపాటు రైతులకు కూడా మేలు జరుగుతుందని... మూసి పరిరక్షణ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆమె అన్నారు. ఎల్లకాలం ప్రజలతో ఉంటూ ఇలాగే జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ లాల్,ప్రవీణ్ లాల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, శ్యామల రమని, నరసింహ, ఖుదుస్, జల్ల బాబు మరియు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి అమ్మవారికి కార్తీక మాస శుక్రవారం ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 8

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ సమీపాన గన్నెగుట్టపై కొలువుదీరిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని కార్తీక మాస తొలి శుక్రవారం సందర్భంగా పండితులు మామిడి శ్రీరామ శర్మ ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు.. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ శుక్రవారం రోజున కనక దుర్గమ్మను నిష్ఠతో పూజించడం వల్ల ఆ ఇంట్లో అమ్మవారు కొలువుదీరుతారని అన్నారు.. అనంతరం మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బూస గంగ మల్లయ్య, గౌరవ సలహాదారు రాజేందర్, ఆనంద్ రెడ్డి, గంగారెడ్డి, నారాయణ, శ్రీను, లతా, కవిత, శారద, లింగారెడ్డి, ఆనంద్, అనుపురం మహేశ్వరి లింబాద్రిగౌడ్, శ్రావణి మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## మస్కా వెంకటయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### హంతకులు కఠినంగా శిక్షించాలని డిమాండ్

### రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ



దేవరకొండ నవంబర్ 08 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం పీఏపల్లి మండలంలో పెద్ద గుమ్మడం గ్రామంలో మస్క వెంకటయ్య మాదిగ యువకుని హత్య చేయడం జరిగింది ఈ హత్యను రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అని రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు, హంతకులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, మస్కా వెంకటయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు, దళితులపై మన నియోజకవర్గంలో హత్యలు, దాడులు, ఎక్కువ జరుగుతున్నాయి అని అన్నారు, ఈ హత్యలు ఇలానే జరుగుతే నియోజకవర్గంలో మాదిగల మనుగడే లేకుంట పోతుందని అన్నారు, అక్టోబర్ 12 నుంచి ఇప్పటివరకు దేవరకొండ నియోజకవర్గం లో ముగ్గురు మాదిగ యువకులు హత్యకు గురైనారు అని అన్నారు, హత్యలపై సిట్టింగ్ జడ్జి గారితో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు, హత్యకు గురైన దళిత యువకుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు, నియోజకవర్గంలో మాదిగల ఓట్లు కావాలి కానీ మాదిగల పై దాడులు జరిగిన మాదిగలను హత్య చేసిన ఏ రాజకీయ పార్టీల నాయకులు పట్టించుకోవడం లేదు కనీసం పరామర్శించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇలాగే హత్యలు దాడులు జరుగుతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు.



## గోదావరి లో మునిగి అయోధ్య యువకుని గల్లంతు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 8జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన యువకుడు మల్లాపూర్ మండలం వేంపల్లి వెంకట్రావుపేట శుక్రవారం రోజున గోదావరి నదిలో మునిగి యువకుడు గల్లంతు అయ్యాడు... స్థానికుల కథనం ప్రకారం ఓ శుభకార్యం కోసం వచ్చిన రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన పాకాల శ్రీనివాస్ గౌడ్ పద్మల కుమారుడు శ్రీవర్ధన్(19)అనే యువకుడు గోదావరిలో నదిలో ఈత రాక మునిగి గల్లంతు అయ్యాడు. సంఘటన స్థలంకి చేరుకున్న మల్లాపూర్ పోలీసులు. గజ ఈతగాళ్లతో సహాయక చర్యలు చేపట్టారు... ఇప్పటివరకు ఆచూకీ లభించలేదు..పాకాల శ్రీనివాస్ గౌడ్ ఉపాధి నిమిత్తం దుబాయ్ లో ఉంటున్నారు.



## జాతీయ సేవా పథకం శీతాకాల ముగింపు సమావేశం

### - విశిష్ట అతిథిగా డాక్టర్ పడాల తిరుపతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 8 జాతీయ సేవా పథకం శీతాకాల ముగింపు సమావేశంలో భాగంగా చివరిరోజు శుక్రవారం పెద్దాపూర్ గ్రామంలో వ్యవసాయానికి సంబంధించిన సమూనాల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ ప్రదర్శన లో భాగంగా సమగ్ర వ్యవసాయం నూతన వ్యవసాయ పద్ధతులకు సంబంధించిన విషయాలను గూర్చి గ్రామ వ్యవసాయదారులకు వివరించడం జరిగింది. అంతేకాకుండా వారు అడిగిన ప్రశ్నలకు అనుగుణంగావిద్యార్థులు పరిష్కారాలు సూచించడం జరిగింది. తధానంతరం ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ పడాల తిరుపతి కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపతి, వృక్ష శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవ, దేశ సేవ చేయడంలో ముందుండాలని, జాతీయ సమైక్యత కొరకు పాటుపడాలని సమాజంలోని రుగ్మతలు రూపుమాపణంలో ముందుండాలని, ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు సేవ చేయడానికి నడుం బిగించాలని, శిక్షణ శిబిరాలతో పాటుగా జాతీయ సమైక్యత శిబిరం, జాతీయ స్థాయిలో జాతీయ సాహస శిబిరాలలో పాల్గొని, జీవితాంతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా ఉండాలని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ గా గుర్తించబడడం మీ అదృష్టమని పేర్కొన్నారు రక్తదానం ద్వారా ప్రాణదాతలు కావాలని, నేత్రద్వానం ద్వారా ఈ సమాజానికి వెలుగు రేఖలు పంచాలని, అవయవ దానం ద్వారా పునర్ జీవించాలని, ప్రకృతి వనరులను కాపాడి కాలుష్య రహిత సమాజాన్ని సృష్టించాలని, మీరు చేసిన సేవలను సమాజం, తల్లిదండ్రులు, గురువులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు గుర్తించి మీ సేవా తత్పరతను చూసి గర్వపడాలని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా డా. భారతి నారాయణ భట్ అసోసియేట్ డీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారలు డా.టి యెల్లాగౌడ్, డా. వి రత్నాకర్, డా యమ్ సాధ్వి, డా. జి ప్రజ్ఞ, వాలంటీర్లను, విద్యార్థులు గ్రామ ప్రజలు, తదితరలు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

దేవరకొండ నవంబర్ 08 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి సమక్షంలో సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి సిపిఐ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సాటు మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడేది ప్రజల పక్షా నిలబడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు అధికారం ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల క్షేమమే ముఖ్యంగా భావించి పాలకులకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధిస్తుందని అన్నారు. పాలకుల అవలంబించి ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కట్టడంలో ఎర్రజెండా అగ్ర భాగం లో నిలబడుతుందని అన్నారు. సిపిఐ నాయకత్వంలోనే పడమట పల్లి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.దేశంలో సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాల అవుతున్న సందర్భంగా పార్టీ పోరాట కార్యక్రమాన్ని త్యాగాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు టిఆర్ఎస్ నుంచి సిపిఐ లోకి వచ్చిన వారిలో జహంగీర్, గౌస్ ఎండి వలి తోపాటు 10 కుటుంబాలు చేరారని అన్నారు.సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి అధ్యక్షత




వహించగా మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు ,కాటం గోవర్ధన్,ఉడుత జంగయ్య, కండే వెంకటయ్య, రామ్ రెడ్డి కడారి నరసింహ జనార్దన్ రెడ్డి పల్లే కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# యుఎస్ఎఫ్ఐ అల్ ఇండియా మహాసభ కరపత్రాలు అవిష్కారణ

కొండ మల్లేపల్లి నవంబర్ 08 వార్త మిర్రర్ ::::::

కొండ మల్లేపల్లి మండల పరిధిలో క్రాంతి ఇంటర్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ అల్ ఇండియా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశురాం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14,15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం 1984 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటల గడ్డమీద ఏర్పడింది. అధ్యయనం ఐక్యత పోరాటం అనే నినాదంతో ముందు సాగుతోంది. దేశంలో అందరికీ సమాన విద్య అవకాశాలు కల్పించాలని విద్యారంగా అభివృద్ధికై వాటి నుంచి నేటి వరకు కృషి చేస్తూ వస్తుంది. దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు కార్చిన రూపొందించుకోవడం ఈ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వేదిక కాబోతుంది. ప్రభుత్వ విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. విద్య హక్కు చట్టం అమలు నోచుకోవడం లేదు. దేశంలో కొఠారి కమిషన్ ప్రకారం నిధులు కేటాయించాలని ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి విద్యను పూర్తిగా మతోన్మాద భావజాలంలోకి తీసుకుపోయే విధంగా నిర్ణయాలు చేస్తుంది. కేంద్ర బడ్జెట్ లో కూడా కనీసం ప్రణాళిక ఇవ్వడం సిగ్గుచేటు.



కేంద్ర బడ్జెట్లో విద్య యొక్క 10 శాతం నిధులు కేటాయించాలి. జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించాలని ఉన్న దానికి భిన్నంగా నిధులకోత విధిస్తూ విద్యను ప్రైవేటీకరణ కార్పొరేటర్ వైపుకు నెట్టే ప్రయత్నం పాలకులు చేస్తున్నారు. విద్యారంగంలో పాలక ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై మరిన్ని ఉద్యమాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో యూఎస్ ఎఫ్ ఐ దేవరకొండ పట్టణ అధ్యక్షులు మహ్మద్ సౌభాన్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది.ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ అజయ్ శర్మ పర్యవేక్షణలో,వేద పండితులు రాంగోపాల్ ఆచార్యులు,జగన్నాథ ఆచార్యుల వేదమంత్రోచరణల మధ్య, భక్తుల భగవాన్ నామస్మరణ నడుమ, మేళతాలాల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి, కళ్యాణ మండపంలో కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామివారికి ఓడిబియ్యాన్ని సమర్పించారు. ఇట్టి కార్యక్రమానికి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సత్కరించారు. కళ్యాణ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు, మాజీ సర్పంచులు బెజ్జంకి రమాదేవి మోహన్ వాసరి రవి, మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ ఆలయ కమిటీ సభ్యులు చల్ల రాజేందర్, అయిండ్లేని గంగారెడ్డి,



లింబయ్య,గంగారెడ్డి సత్యం గౌడ్,సుధీర్ రెడ్డి,ఏను గంటి రవి, రాంపతి రావు, సంతోష్,శ్రీనివాస్, జీవన్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి, రాయికల్ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, మహేందర్, వివిధ పార్టీల నాయకులు రాజేశ్వరరావు, గోపి రాజారెడ్డి, మహిపాల్ రెడ్డి, దివాకర్ రెడ్డి, రాజారెడ్డి, మల్లేష్ యాదవ్ మహిళా నాయకురాల్లు స్పందన, కవిత వివిధ గ్రామాల నాయకులు, గ్రామ యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సిమ్స్ లో హై ఎండ్ స్కిల్ డెవలప్మెంట్ ఫ్యాకల్టీ

విశాఖపట్నం వార్త మిర్రర్

సింధియా జంక్షన్ సమీపంలో గల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీ టైం అండ్ బిల్డింగ్ ఇన్స్టిట్యూట్ లో శుక్రవారం జరిగిన ఏ హై ఎండ్ స్కిల్ డెవలప్మెంట్ ఫ్యాకల్టీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేగణబాబు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రం అధ్యయనంపై ప్రత్యేకంగా కోర్సును ప్రవేశపెట్టడం ఆ విద్య పై అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ శిక్షణకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు వివిధ ప్రాంతాలకు చెందిన సైకిల్ పాల్గొన్నారు. సంస్థ చైర్మన్ రామ్మోహన్రావు వర్చువల్ లో మాట్లాడారు



## కాప్రా లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 08:కాప్రా డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక కార్పొరేటర్ స్వర్ణ శివమణి,తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు.ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారని గుర్తు చేశారు.కార్యక్రమంలొ డివిజన్ అధ్యక్షులు కొబారి నాగ సాషు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,డైరెక్టర్ పూర్ణ యాదవ్,బాబురావు,మల్లారెడ్డి, పవన్,రాకేష్, సాయి యాదవ్,నాగ,శ్రీధర్ రెడ్డి, సాబుద్దీన్,జగదీష్,సతీష్ యాదవ్, సంతోష్,సోమనాథ్,మచ్చ శ్రీకాంత్,జీవన్,కొబారి నాగరాజుయువజన కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్, అరుణ్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటనకు బీఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 8 :( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల బిఆర్ఎస్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి పర్యటన లో భాగంగా బి.ఆర్.ఎస్ నాయకులు అడ్డుకుంటారని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ అడుగుజాడల్లో పోరాటాలను ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్,తెలంగాణ బిక్షం,ఏర్పుల అంజమ్మ,పానుగోతు పాండు నాయక్, చింతకింది ఉషా, పచ్చిపాల పాపయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## బోయ అంజయ్య ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### -ఘనంగా బోయ అంజయ్య వర్ధంతి వేడుకలు

### -మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 08 కాంగ్రెస్ నాయకుడు బోయ అంజయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో శుక్రవారం రోజున బోయ అంజయ్య 37వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వీ నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్ లు పాల్గొని బోయ అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ జెండా కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వ్యక్తి బోయ అంజయ్య అని కొనియాడారు.నేటి యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోయ రామచందర్,చిట్టంపల్లి శ్రీనివాస్,సురుగు శ్రీనివాస్ గౌడ్, బక్క శ్రీనాథ్, అర్థ వెంకట్ రెడ్డి,ఊదరి నరసింహ,రాచకొండ భార్గవ్,వరకాంతం జంగారెడ్డి,తగరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 8

తేదీ-09/11/2024 శనివారం మధ్యాహ్నం 02:00 గంటల నుండి సాయంత్రం 05:00 వరకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున అల్లిపూర్, కిష్టంపేట్, సింగరావుపేట్, శ్రీరాంనగర్, కురుమపల్లె గ్రామాలలో విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని రాయికల్ఏ, ఈ ఆపరేషన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 08 చౌటుప్పల్ మండలం దామెర లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణ రెడ్డి వ్యక్తి గత క్యాంపు కార్యాలయం లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణ రెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా చల మల్ల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను విజయవంతంగా కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల జీవన విధానం కుల గణన చేపట్టి తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. మూసి నది ప్రక్షాళన ఆవశ్యకతను తెలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర చేపట్టారని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. మునుగోడు వ్యాప్తంగా మండలాలలో గురుకుల పాఠశాలలు, హైస్కూలను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో బిట్టు సత్యనారాయణ, పాలకూరి నాగరాజు, అనంత నరసింహ, అలుగు రాంబాబు, వంగూరి యాదయ్య, సురిగి నరసింహ, అన్నం మల్లేష్, శ్రీ రామోజు హరి, వెన్ రెడ్డి నవీన్ రెడ్డి, ఏదుళ్ల నరేందర్ రెడ్డి, బొల్ల మల్ల సత్యనారాయణ, రేవంత్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కార్తీకదీపం వెలిగిస్తే జన్మజన్మ పాపాలు నశిస్తాయి

విశాఖపట్నం వార్త మిర్రర్ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కార్తీక మాసంలోకార్తీకదీపం వెలిగిస్తే జన్మజన్మల పాపాలు నశిస్తాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఎంవిపి కాలనీ ఏఎస్ రాజా కాలేజీ గ్రౌండ్ లో ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస కార్తీక దీపం ప్రత్యేక పూజ కార్యక్రమానికి విశాఖ పార్లమెంటు సభ్యులు భరత్, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై కార్తీక దీపం మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక దీపం మహోత్సవం కార్యక్రమానికి హాజరవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఇటువంటి బహుత్రా కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజల్లో భక్తి ప్రభలుతుందని తెలిపారు. కార్తీక మాసంలో స్నాన జప పూజలు ఉపవాస వ్రతాలు దీపాలు వెలిగించడం వనభోజనం మొదలైన కార్యక్రమాలు చేయడం ద్వారా జన్మజన్మ పాపాలు నశించి పుణ్య ఫలం లభిస్తుందని తెలిపారు. కార్తీక మాసానికి సమానమైన మాసం ఇంకోటి లేదని శివునికి ప్రీతి ప్రాయమైన మాసం కార్తీకమాసం అని ఈ నెల అంతా ఎంతో మంది భక్తులు శివాలయాలలో ద్వీపాలు వెలిగించి దీపారాధన చేస్తారని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి హాజరవ్వడం నా పూర్వజన్మ సుకృతం అని ఆమె పేర్కొన్నారు.



# గుండారం గ్రామంలో అన్నీ వర్గాల భాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వందేళ్ళ పాటు ఆరోగ్యంగా ఉండాలి

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పరకాల పరశురాములు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 8

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పరకాల పరశురాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుండారంగ్రామ శాఖ అధ్యక్షులు పరకాల పరుశురాం మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలను చెల్లిస్తూ ఉందని అన్నారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే అని చెప్పి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం లాగా ఏజెన్సీకి ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులను సమగ్ర కుటుంబ సర్వేలో భాగస్వామ్యం చేస్తూ సరైన సమాచారాన్ని తీసుకుంటున్నం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుంది అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని మరో 10 సంవత్సరాల పాటు ఆశీర్వదించాలి అని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను తీసుకొచ్చి ప్రజలకు అందజేస్తాం అని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వందేళ్లపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కోరుకుప్పుల సంపత్ గౌడ్, పరశురాములు, సంపత్, శ్రావణ్ రెడ్డి, రంగు శ్రీనివాస్ , ప్రశాంత్, బొప్పెన శ్రీను, సంపత్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# నగర అర్మ్డ్ రిజర్వ్ ను సందర్శించి , యాన్యువల్ ఇన్ స్పెక్షన్ చేపట్టిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్

విశాఖపట్నం వార్త మిర్రర్ నగరంలో లా ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా ఇప్పటికే పలు క్రైమ్, లా %ఽ% ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, పలు ఏ.సి.పి సబ్ డివిజన్ల నందు, సిటీ స్పెసిల్ బ్రాంచ్ లను సిపి గారు ఇన్ స్పెక్షన్ చేపడుతున్న విషయం విధితమే. నగర అర్మ్డ్ రిజర్వ్ నందు సిపి గారు చేపట్టిన ఈ యాన్యువల్ ఇన్ స్పెక్షన్ నందు మొదటగా సిపి గారు సిబ్బంది పెరేడ్ ను పరిశీలించి, పరిశీలన వాహనంలో సిబ్బంది టర్న్ ఔట్ పరిశీలించారు, డాగ్ స్క్వాడ్ యొక్క పనితీరు పరిశీలించిన సిపి గారు, సిబ్బంది చేసిన లాఠీ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, పి.ఈ.టీ, బ్యాండు, వెపన్ స్ట్రిప్పింగ్ అండ్ అసెంబ్లింగ్ లను పరిశీలించారు, అత్యవసర సమయాలలో గుంపులను చెదరగొట్టేందుకు వినియోగించే మల్టీ షెల్ లాంచర్, వజ్రా వాహనం ద్వారా వాడే మల్టీ బ్యారెల్ లాంచర్ లను ప్రయోగించిన తీరును పరిశీలించారు. అనంతరం అర్మ్డ్ రిజర్వ్ నందు వినియోగిస్తున్న క్వార్టర్ మాస్టర్ సామాగ్రిని పరిశీలించారు, సిబ్బంది నుండి పలు వినతులు స్వీకరించిన అనంతరం సిపి గారు మాట్లాడుతూ 2016 తరువాత నగర ఏ.ఆర్ కు యాన్యువల్ ఇన్ స్పెక్షన్ నిర్వహించడం ఇదేనని అధికారులు తెలిపారు అనీ, ఇన్ స్పెక్షన్ నిర్వహించడం మీకు, అధికారులకు ఎంతో ఆవశ్యకమనీ తద్వారా ఉన్న సమస్యలను గుర్తించి తక్షణం పరిష్కరించవచ్చని అన్నారు ,




సిబ్బంది ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలనీ, ఏ సమస్య వచ్చినా తాను ఇచ్చిన ఫోన్ నంబరు 79950 95799 ద్వారా సంప్రదించమని, యెటువంటి సలహాలు ఉన్నా తెలియజేయమని తెలిపారు.



# డిండి ప్రాజెక్టు దూకి ఆత్మహత్య చేసుకున్న బ్యాంకు మేనేజర్

డిండి నవంబర్ 08 వార్త మిర్రర్ :డిండి ప్రాజెక్టులో బ్యాంకు మేనేజర్ దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం నాడు డిండి ప్రాజెక్టు వద్ద జరిగింది. డిండి లోఎన్ డి సి సి బి బ్యాంకు మేనేజర్ గా పనిచేస్తున్న మహమ్మద్ పాషా(48) శుక్రవారం నాడు యధావిధిగా బ్యాంకులో విధులు నిర్వహించడానికి బ్యాంకుకు వెళ్ళగా వెళ్లిన కొద్ది సమయంలోనే ఆరుబయట ఏదో పని ఉందని చెప్పి అది సిబ్బంది ద్విచక్ర వాహనాన్ని తీసుకొని వెళ్లగా చాలాసేపటి వరకు మేనేజర్ పాషా కు రాకపోగా అనుమానం వచ్చిన బ్యాంకు సిబ్బంది వారి కోసం వెతకగా డిండి ప్రాజెక్టు వద్ద ద్విచక్ర వాహనాన్ని గుర్తించిన బ్యాంకు సిబ్బంది ప్రాజెక్టు పైకి ఎక్కి చూడగా అక్కడ గోడపై మేనేజర్ పాషా యొక్క వస్తువులను గమనించి హుటాహుటిన పోలీసువారికి సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెంటనే స్పందించి ఈతగాళ్ల సహాయంతో మహమ్మద్ పాషా మృతదేహాన్ని వెలికి తీశారు. పోలీసు వారు బ్యాంకు సిబ్బంది ఆరా తీయగా బ్యాంకు మేనేజర్ పాషా గత నెల రోజుల క్రితమే డిండి బ్యాంకులో మేనేజర్ గా విధులు చేపట్టారని చేపట్టిన 15 రోజుల తర్వాత ఆయన మానసిక స్థితి బాగోలేక గతంలో బస్సులో వేరే చోటికి వెళ్లారని మళ్లీ తిరిగి రెండు రోజుల తర్వాత బ్యాంకుకు వచ్చారని సిబ్బంది పోలీసువారికి తెలియజేశారు. గత కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగోలేదు వారు తెలియజేశారు. అనంతరం మృతదేహా న్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

# కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అంటే యాదాద్రిని యాదగిరిగుట్టగా మార్చడమేనా

## యాదాద్రి భువనగిరి జిల్లాను కూడా మార్చాలి కదా: డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి దివ్య క్షేత్రం పేరు మార్పు పై స్పందించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్- సీఎం రేవంత్ రెడ్డి పదేపదే తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తాను అంటే యాదాద్రిని యాదగిరిగుట్టగా మార్చినంత మాత్రాన కెసిఆర్ ఆనవాళ్లు తుడిచినట్టేనా మరి యాదాద్రి భువనగిరి జిల్లా పేరు ఎందుకు మార్చలేదు అది కెసిఆర్ ఆనవాళ్లే కదా అని అన్నారు, పుట్టినరోజు సందర్భంగా ఒక సీఎం తెలంగాణ తిరుపతిగా యాదాద్రి టెంపుల్ కు వచ్చి పూజలు చేసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయకుండా ఆలయం పేరు మార్చి కెసిఆర్ ఆనవాళ్లు తుడిపేసిన అనుకుంటే ఎలా అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాబోతున్న రైతు రుణమాఫీ లేదు, పెంచిన పెన్షన్లు లేవు, తులం బంగారం లేదు, గృహలక్ష్మి 25000/ఇవ్వలేనే లేదు, ప్రజలకు ఉచిత కరెంటు అందుతలేదు, దీపం పథకం ఎవ్వరికి రావడం లేదు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వనేలేదు, విద్యార్థినిలకు స్కూటీలు అందనే లేదు, ఇవేవీ ఇవ్వకుండానే ఇందిరమ్మ ఇండ్ల ప్రకటన, రాజీవ్ గాంధీ విగ్రహాల ప్రకటన, చేయడమే తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు, గత ప్రభుత్వంలో కేసీఆర్ అందజేసిన గొల్ల కురుమల గొర్ల పంపిణీ చేస్తలేవు, బెస్త బంటులకు చాపల పంపకం ఇస్తలేవు, రైతు బీమా ఐదు లక్షలు ఇస్తలేవు, న్యూట్రిషన్ కిట్టు ఇస్తలేవు, బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల స్కీము ఇస్తలేవు, బతుకమ్మ చీరలు ఇస్తలేవు, చేనేత కు అండగా లేవు, దళిత బంధు చేనేత బంధు ఇస్తేనే లేరు, మీరు ప్రాజెక్టులు కట్టింది లేదు.! ఫ్లై ఓవర్లు కట్టింది లేదు.! ప్రతి జిల్లాలో కలెక్టర్ ఆఫీసులో కట్టింది లేదు, కొత్త సచివాలయం కట్టింది లేదు.! మీరు ఒక్క సంవత్సరం పరిపాలనలోనే రియల్ ఎస్టేట్ పడిపోయింది, రిజిస్ట్రేషన్ లు పడిపోయినాయి రాష్ట్ర ఆదాయమే గందరగోళ పరిస్థితుల్లో ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది ఒక్కటే కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పేర్లు మారుస్తూ. కాలయాపన చేయడమే అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



# కమ్యూనికేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రావు

వార్త మిర్రర్,సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 8 నూతన ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన లింగంపల్లి సుధాకర్ రావు, సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి అనురాధ అభినందించివిహెచ్ఎఫ్ సెట్ ఎప్పుడు పనిచేసే విధంగా అందుబాటులో ఉంచుకోవాలని,కమ్యూ నికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలని సూచించారు. విహెచ్ఎఫ్ సెట్ జిల్లాలో పోలీస్ స్టేషన్లలో ఏ చిన్న ప్రాబ్లం ఉన్నా వెంటనే వెళ్లి రెక్టిఫై చేయాలని సూచించారు.

# బుట్ట బొమ్మ సాంగ్ అంటే తనకు ఎంతో ఇష్టమని



విశాఖపట్నం వార్త మిర్రర్ విశాఖ నా సొంతూరు.. బుట్ట బొమ్మ సాంగ్ నా జీవితంలో మర్చిపోలేను.. నేను అభిమానించే నటుడు అల్లు అర్జున్.. ౨ ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ పాట ద్వారా ఎందరో అభిమానులు సంపాదించుకున్నప్రముఖ సింగర్ అర్మాన్ మాలిక్శ్రేయస్ లైవ్అర్మాన్ మాలిక్ మ్యూజికల్ నైట్ పేరుతో నిర్వహిస్తున్న షో లో విశాఖలో పాల్గొనడం తనకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్.. ఎంవిపి గాదిరాజు ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రత్యేకంగా పాల్గొని మాట్లాడారూ... రేపు సాయంత్రం 6 గంటలకు రిషికొండ లోని హెూటల్ రెడిసన్ బ్లూ లో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారుసుమారు ఇప్పటివరకు 350 పైగా హిందీ తెలుగు తమిళ్ బెంగాలీ కన్నడ భాషలో సూపర్ హిట్ సాంగ్స్ పాడినట్టు తెలిపారు .. బుట్ట బొమ్మ సాంగ్ అంటే తనకు ఎంతో ఇష్టమని అల్లు అర్జున్ నటన దానికి ఎంత ఇష్టమని పేర్కొన్నారు తెలుగులో సుమారు 40 పాటలు పైగా పాడినట్టు వివరించారు విశాఖ అంటే తనకు ఎంతగానో ఇష్టమని అభిమానుల కోరిక మేరకు విశాఖలో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు తమ అమ్మ అమ్మ సొంతూరు విశాఖ అని..మొదటిసారి వైజాగ్ లో పర్ఫామెన్స్ చేస్తున్న అంటూ భావోద్వేగానికి గురయ్యారు.. విశాఖ చూడగానే ఎంతో ప్రశాంత లభించిందని వైజాగ్ దిగగానే మా అమ్మకి ఒకటే చెప్పా విశాఖలో ఇల్లు కొనుకుందాం అని చెప్పానన్నారు.. ఈ సందర్భంగా అలా వైకుంఠపురం చిత్రంలోని బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ తొలిప్రేమ చిత్రం నిన్నిలా సాంగ్ పాడి అలరించారు..



# దేవరకొండ పట్టణంలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్

## ఇంటింటికి సర్వే స్టిక్కరింగ్ లను అతికించిన కమిషనర్ వై.సుదర్శన్

దేవరకొండ నవంబర్ 08 వార్త మిర్రర్ సమగ్ర కుటుంబ సర్వేకు దేవరకొండ పట్టణ ప్రజలు ఎన్యుమరెటర్ లకు సహకరించాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ కోరారు. దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు పట్టణంలోని పలు కాలనీలలో మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ సందర్శిస్తూ సిబ్బందితో పాటు కలిసి సర్వేలో పాల్గొన్నారు. అదేవిధంగా సిబ్బందితో కలిసి ఇంటింటికి స్టిక్కర్లు అతికించారు. ఈ సందర్భంగా కమిషనర్ వై.సుదర్శన్ మాట్లాడుతూ ప్రతీ ఇంటి యజమాని సర్వేకు కావాల్సిన కుటుంబ సభ్యుల ఆధార్కార్డులు, రేషన్కార్డు, ధ్రువపత్రాలను అందుబాటులో ఉం చుకోవాలని సూచించారు. సర్వే చేయడానికి వచ్చే ఎన్యుమరేటర్కు పూర్తిస్థాయిలో వివరాలు అందించాలన్నారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎన్యు మరేటర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సూపర్వైజర్స్, శక్రు నాయక్ నీల రవి జగమంత్ తదితరులు పాల్గొన్నారు.



# బెజ్జంకిలో మండల కేంద్రంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన

## కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దోనే వెంకటేశ్వరరావు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 8

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దోనే వెంకటేశ్వర రావు ఆధ్వర్యములో అర్చన నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అండగా కష్టనష్టాల్లో పాలుపంచుకుని ప్రజా రంజకపాలనను కొనసాగించాలని, శత్రుమూకలు ఎన్ని విధాలుగా దాడి చేసిన ధైర్యంగా ఎదుర్కొంటు ప్రజలకు ధైర్యాన్ని నింపే వారిగా కలకాలం వర్ధిల్లాలి అని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గత జడ్పీటీసీ అభ్యర్థి మనల రవి, గత ఎంపీటీసీ అభ్యర్థి మైల ప్రభాకర్, బుర్ర రవి తదితరులు పాల్గొన్నారు.